ఇంటికథ

జొన్నలగడ్డ లలితాదేవి

పంపు దగ్గర బకెట్ చప్పుడు, బిందెల చప్పుడు వింటూ బద్ధకంగా కళ్లు తెరిచింది సరిత. ఇక్కడ ఆవుల అంబారవాలు, పక్షుల కలకూజితాలూ వింటూ నిద్రలేచే అదృష్టం లేదు తన పల్లెటూరిలోలా: ఇక్కడ పాలసీసాలైనా మేల్కొలుపుతాయి పసిమనిషైనా లేపుతుంది. అవి కాకపోతే పంపులో నీళ్ళకోసం పడిగాపులు పడే బిందెల చప్పుడైనా లేపుతుంది.

అది మూడిళ్ళున్న మేడ. ఆ మేడవారికి ఒకటే పంపు. ఆ మూడిళ్ళకే కాక పక్కడాబా వారికి కూడా అదే కామితార్థప్రదాయిని కనుక వెరసి ఎనిమిదిళ్ళ డిమాండ్ వుంది టాప్‌కి. అంచేత పంపులో నీళ్ళ కోసం ముందే లైనులో పడేసి వుంచుతారు బిందెలు.

సరిత లేచి తన వంతుక్కూడా లైనులో బిందె పెట్టి లోపలికి రాబోతుంటే "చెల్లాయి లేటుగాలేచినట్టుందో" అంటూ పలకరించాడు పక్కింటి అన్నయ్యనారాయణ.

అతనికో సన్నని మందహాసం పడేసి లోపలకు వచ్చింది. ఆయింటికీ ఈయింటికీ మధ్యలో గోడే అడ్డం కనుక పక్క వాళ్ళు ఏమి మాట్లాడుకున్నా ఖచ్చితంగా వినిపిస్తాయి సరితకి. పైగా పక్కింటి వారి కంఠం మైకు అక్కర్లేకుండా మూడమైళ్ళు గ్యారంటీగా వినిపిస్తుంది కనుక వద్దు వినకూడదు అని అనుకున్నా సరితకి తప్పదు

"ఏమే శ్రీదేవీ: పంపులో నీళ్ళు వచ్చాయేమో చూసి బిందెతో నీళు పట్టుకురా" పక్కింటి కోడలికి అత్తగారిస్తున్న తాఖీదు స్పష్టంగా వినిపించింది సరితకి

"మనవంతు అప్పుడే రాదుగా అత్తయ్యా! మనకంటే ముందు ఇద్దరివి వున్నాయిగా" కోడలి సమాధానం.

"వాళ్లు తెరుగా బిందెలు పడేసి ఇంట్లోకి పోయారయ్యే మార్చిపారేయ్ ముందు మనది పెట్టు."

"అమ్మో వాళ్ళొచ్చి దెబ్బలాడరా ?" కోడలు భయం వ్యక్తంచేసింది

"ఏడిశారు. వాళ్ళేవైనా అడిగితే నాకు చెప్పు నేను వచ్చి గట్టిగా చెబుతాను సమాధానం అంటున్న ఆ అత్తగారి హామీ వింటూ సరిత ముఖం కడిగి లోపలికి వచ్చింది.

ఎవరిమాటెలావున్నా శ్రీదేవిమాత్రం అత్తగారికి వినయ విధేయతలు గలిగిన కోడలు కనుక ఆవిడ వాక్కు వేదంలా భావించి అక్షరాలా బిందెలు మార్చేసింది. ఇంతలో నీళ్ళు వచ్చాయి. ముందే బిందె పెట్టి పోయిన అమ్మగార్లిద్దరూ దిగారు.

"ఏమమ్మా మా బిందెలు తీసి నీది పెడతావా ?" అంటూ గయ్యిన లేచారు. అత్తగారి హామీ గుర్తుంచుకున్న కోడలు "అత్తయ్యా! వీళ్ళు చూడండి" అంటూ అరిచింది. "పిలు భయమా!" అంటూ లెచ్చిపోతున్న వాళ్ళని చూసి ఏమిటే అంటూ దీర్ఘం తీసుకుంటూ వచ్చింది ఆవిడ.

"బిందె మార్చేశానంటున్నారు." కోడలి మాటవిని—

"మార్చే వుంటావు ? అయినా నీకంత తొందరెందుకు ? వాళ్ళవి పట్టాక పట్టొచ్చుగా. అమ్మా కమలమ్మా ఏం అనుకోకు. నా కోడలితో నేనిలాగే ఇంట్లో కూడా వేగలేక చస్తున్నాను. ఒక్కమాట వింటుందా పెడుతుందా. ఇందాక నాతో అంటే వద్దంటేనే తప్పు అలా చేయకూడదు అన్నా. అయినా వినలేదు." అంటూంటే పాపం శ్రీదేవికి కళ్ళనీళ్ళపర్యంతం అయింది.

ముందునించీ వింటున్న సరితకి నసాళం అంటేలా తమాయించుకుంది. "ఛీ ఎంత గొప్పగా ప్లేటు ఫిరాయించేసిందో, తెలివంటే అదీ మరి. చేసేవన్నీ చేస్తూ తెలివిగా ఇతరులమీద నెట్టి వేయడం అందరికీ చేతరావద్దూ" అనుకుంది కసిగా.

శ్రీదేవిని నానా మాటలూ ఆ రోజుల్లో అంటూనే వున్నారా యిద్దరిళ్ళ వాళ్ళూ. శ్రీదేవి బి. కాం. చదివింది. భర్త జల్సా రాయుడు. ఎక్కడా ఉద్యోగం చెయ్యడు. అసలతగాడికి చేసే ఉద్దేశమూ లేదు. అధవా చేయబోదామన్నా నరల్లో మొత్తంమీద ఎవడూ ఉద్యోగం ఇవ్వడు. అంత క్వాలి-ఫైడ్ అన్నమాట. అలాంటి వ్యక్తిని శ్రీదేవిలాంటి విద్యావతికి సమకూర్చిన విధి మాయోపాయోగాని ఆమె తల్లిదండ్రుల్ని తలచుకుని మాత్రం నొండిపోయింది సరిత.

ఏదీ అనడానికి నోరెత్తడానికి వీల్లేదు శ్రీదేవి. ఎందుకంటే ఆ పతిదేవుడు ఆమెని కట్నం తీసుకోకుండా పెళ్ళాడి ఉద్ధరించాడు కనుక. అతగాడికి సపోర్టు వాళ్ళ అమ్మ. వెనకే అతని తండ్రి. లేచిందగ్గర్నించీ అన్నీ అత్తగారికి అమర్చి అప్పుడు ఉద్యోగానికి వెళ్ళాలి శ్రీదేవి. ఆవిడ సంపాదించందే ఆ ఇల్లు గడవదు. మళ్ళీ వచ్చిందగ్గర్నించీ చెయ్యాలి. తెచ్చిన జీతం అంతా పైసలతో లెక్కవేసి మామగారి చేతిలో పొయ్యాలి. ఆఫీసులో ఆకలేసినా కాఫీ, టీ తాగకూడదు. నడిచి వెళ్ళాలి, నడిచి రావాలి. బస్‌కి డబ్బులు తగలెయ్యకూడదు. ఇది మామగారి ఆర్డరు. అలసిన శరీరానికి విశ్రాంతి అనేది ఇవ్వకుండా రాత్రి భార్య గదిలోకి రావడం ఆలస్యం శృంగారం కోసం పొంచి వుండే భర్త. వీటన్నింటి మధ్యా శ్రీదేవి జీవితం ఎలా గడుస్తోందో సరితకి బాగా తెలుసు. ఆమెకి శ్రీదేవి అంటే చాలా సానుభూతి, జాలి వున్నా పైకి ప్రదర్శించడానికివీల్లేదు. భార్యని కాల్చుకు తినడానికి తప్ప ఎందుకూ పనికిరాని శ్రీదేవి భర్త నారాయణ బయటి వాళ్ళని ముఖ్యంగా ఆడవాళ్ళని చెల్లాయి, చెల్లాయి అంటూ మహా ఆప్యాయంగా కబుర్లు చెబుతుంటాడు. అదే మంట సరితకి.

"ఒట్టి ఆడాలి వెధవ" అనుకుంటాడు సరిత భర్త.

తన వంతు నీళ్ళు పట్టుకుంటోంది సరిత. మూలుగుతూ మూడోయింటావిడ బిందెడె నీళ్ళు పోస్తుంటే జాలిగా చూసింది.

"ఒక్కోబిందెకి ఇంతంత సేపయితే ఇంట్లో తొట్టెప్పుడు నిండుతుంది ?" అంటూ గయ్యిమంటోంది ఆవిడ కోడలు మల్లిక.

"పిల్లదో సంత" అనుకుంది వింటూ సరిత. రోజూ పోట్లాటలే ఆ యింట్లో. అత్తగారికి, మామగారికి భర్త ఒక్కడే కొడుకు కనుక అతని దగ్గరే వుండాలి వాళ్ళు. వాళ్ళకింక వేరే దిక్కులేదు కనుక. అది మరీ అలుసు మల్లికకి. వార మాసపత్రికలు చదవడంతప్ప వేరేపని లేని మల్లికకు అత్త మామల్ని అదిలించడమే ఓ పెద్ద పని. దీంతో ఓపిక చేసుకుని లేవలేకపోయినా మల్లిక అత్తగారు ఇంటెడు పనీ చేస్తుంది. అయినా ఏదో ఒకటి గొణుకుతూనే వుంటుంది మల్లిక.

అటు శ్రీదేవి, ఇటు మల్లిక అత్తగారు మాణిక్యాంబ సరితకి బాధ కలిగించే వ్యక్తులు! ఇష్టం లేకపోయినా మాట్లాడించే నారాయణ, మల్లిక సరిత ఓర్పును పరీక్షిస్తుంటారు.

"సరితా వంటయిందా ?" అంటూ భర్త పిలుపు విని ఉలిక్కిపడి గబగబా కూర ముక్కలు మూకుడులో వదిలింది సరిత.

"అత్తయ్యా, కూరలు ఏమిలేవు."

పక్కింటి శ్రీదేవి కంఠం.

"నిన్న సాయంత్రం 'ఆ మాట చెప్పి తగలడక పోయావా ? కాస్త చింతకాయ

పై వా ర మే!

గవర్నెస్ కరుణ

కొత్త సీరియల్



దీర్ఘవ్యాధులకు ఉత్తమ శీఘ్ర వైద్యం!

హస్తప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్ 551, మార్వాడి గుడివద్ద, తెనాలి.

బ్రాంచి : 28, నార్త్ బోగ్ రోడ్, మద్రాసు-17.

స్వయం ఉపాధి

ఫొటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు పనులను పోస్టుద్వారా నేర్చుకొని సులభముగా పనిచేసి సంపాదించవచ్చును. అన్ని రహస్యములు ఇంగ్లీషు, హిందీ మరియు తమిళ భాషలలో నేర్పబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి :

KALAIMATHI NILAYAM
Nanjai Thalaiyur - 639204
TAMILNADU

అప్పు లభించును.

రు. 20,000 లు అంతకు మించి, సరళమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్లు, మిల్లులు, థియేటర్లు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ బ్యాంకుల హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి.

SUPREME CORPORATION (Bankers)
F. 15, 'EVEREST 7th Floor, Near Famous Cine Laboratory, Tardeo Road, BOMBAY 400034, Phone : 385126.

క్యాన్సరు విముక్తి

నా పేరు వి. శాంతమ్మ. నేను రిటైర్డ్ మెటర్నిటీ అసిస్టెంటుగా ధర్మవరము ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేయుచూ 1967వ సంవత్సరము పనిలో నుండి రిటైర్డయి ఉన్నాను. దవుడలో కేన్సర్ పుండు లేచి యుండెను. కరెంటు ట్రీటుమెంటు తీసుకొనుటకై కేన్సరు నిపుణులు సలహా ఇచ్చారు. దానికి నేను భయపడి ఇంటికి వెళ్ళియున్నాను. వార్తాపత్రికలలో కేన్సరు పీడితులు **డా॥ బాబురావు** గారి దగ్గర కేన్సరు బాగు అయినట్లు ప్రకటించి యుండిరి. ఆ ప్రచురణ మేరకు నేను కూడ **డా॥ బాబురావు** గారి సలహా మేరకు మందు పుచ్చుకున్నాను. నాకు ఉన్న కేన్సరు బాగుగా అయినది. నోటిలోని పుండు నయమైనది. కేన్సరును ఎదిరించే శక్తి ఆయుర్వేద పద్ధతిలో ఉందని కేన్సరు రోగపీడితులకు తెలియుటకు నేను ఈ స్టేటుమెంటు ఇచ్చుచున్నాను.

ఇట్లు,

వి. శాంతమ్మ, రిటైర్డ్ మెటర్నిటీ అసిస్టెంటు,
పాండురంగావీధి, ఇంటి నెం. 16.174, ధర్మవరం, అనంతపురంజిల్లా.

డాక్టరుగారి అడ్రసు :

డా॥ యం. బాబురావు,
ఇంటి నెం. 1-1-271/3, చిక్కడపల్లి, హైదరాబాద్-500020.

సంప్రదింపు రోజులు : ప్రతి గురువారము, శుక్రవారము మద్రాసులో ★ ప్రతి శనివారము, ఆదివారము C/o హోటల్ సుధారా, ఉస్మాన్ రోడ్, టి.నగర్, మద్రాసు—17.

ఓ ఇంటికథ

పచ్చడి నూరుకొని తినిపో'' అంటూ ఆండాళ్ళమ్మ ఖంగుమంది చింతకాయ పచ్చడి వేసుకొని ఇంటెడు చాకిరీ ప్లస్ ఉద్యోగం చేసే శ్రీదేవిని తలుచుకుని ఆమె ఓర్పుకు మనసులోనే మెచ్చుకుంది సరిత.

''బాబుని కూడా రమ్మనండి'' సరిత మాటవిని ప్రభాకరం కొడుకు కోసం వెతికాడు.

''వాడు లేడు సరితా. నాకు వడ్డించు'' అంటూ పీట వాల్చుకుని కూర్చున్నాడు ప్రభాకరం.

కొడుకు ఎక్కడికి వెళ్ళాడో సరిత తేలిగ్గానే వూహించింది స్కూలుకు టైము అయిపోతోంది బాబోయ్ అని మొత్తుకున్నా మళ్ళీక వినకుండా బాబుని హోటల్‌కి తోలుతుంది టిఫిన్ తెమ్మని. ఇంటో చేస్తే అత్తామామలకి కూడా పెట్టవలసి వస్తుందని ఆవిడ బాధ. అంచేత చాటుగా తెప్పించుకుని తింటుంది.

''ఆఁ వీళ్ళకి తిండి పడేస్తున్నాం చాల్లే! ఇంకా టిఫిన్లు కూడా ప్రారంభిస్తే ఇల్లు గుల్లయిపోదూ'' అంటూ వ్యాఖ్యానిస్తే సరిత మనసులోనే అసహ్యపడి వూరుకుంది.

ఆండాళ్ళమ్మతో ఆ రోజల్లా మాట్లాడ లేదు సరిత

''ఏం వచ్చిందో పోయేకాలం. మాట్లాడ లేదు. చదువుకున్నానని గర్వం. ఏదో కథలు నవలలు రాస్తుందిగా మరింత అతిశయం'' అంటూ కొడుకుతో అనడం స్పష్టంగా విన్నది సరిత.

''మరే! లేకపోతే ఇదేమన్నా మనమీద చెప్పి వచ్చిందేమో'' పెళ్ళాంమీద అనుమానం వెలిబుచ్చాడు సుపుత్రుడు.

''రాంగానే నిలబెట్టి అడుగుతాను.'' ఆండాళ్ళమ్మ ప్రతిజ్ఞ.

సరితకి ఒళ్ళు మండిపోయింది. దొడ్డి వైపునించి వినిపించే ఈ మాటలు ఇంక వినడం ఇష్టంలేక తలుపు వేసుకొని వీధి వైపు వచ్చింది.

అప్పుడే లోపల్నించి బయటికి వచ్చిన ఆండాళ్ళమ్మ ముఖం అంతా నవ్వు పులుము కుని ''మా కొత్త ఆవకాయ కాస్త రుచి చూడమ్మాయ్'' అంటూ గబగబా లోపలికి వెళ్ళి చిన్న గిన్నెలో పెట్టి తెచ్చింది.

"దొడ్డివైపు తిటి పొయ్యడం వీధివైపు ఆపేక్ష వలకించడం" అనుకుంది మంటగా.

ఆ గిన్నెలోనే తను ఆవకాయ పెట్టి గిన్నె కొడుకుచేత పంపింది సరిత.

"ఒరేయ్! నాకు కూతురు పుడితే నీకేరా ఇచ్చి చేసేది. కొడుకు పుడితే మీ చెల్లెలికే! పెద్దదయినా ఫర్వాలేదు" అంటూ నారాయణ ఇకిలిస్తుంటే—

"మరే! నా ఖర్మకాలి ఈ భూ ప్రపంచంలో వేరే మనుషులే లేనట్లు నీతోనే వియ్యమందాలి" అనుకుంది కసిగా.

"ఏమే ఏమన్నా మామీద చెప్పావా?" అంటూ ఆ రాత్రి నారాయణ శ్రీదేవిని దబదబా బాదడం స్పష్టంగా విన్నది సరిత. ఆమె కళ్ళలో నీళ్ళు తిరిగాయి

"ఛీ! ఏమాశించాకొంపలో బతుకుతోంది శ్రీదేవి?' అనుకుంది బాధగా. వాళ్ళ మనస్తత్వాలు, వాళ్ళ ధోరణి చూస్తుంటే మాట్లాడబుద్ది కావడంలేదు సరితకి

మాటా డకపోతే దానికి కారణం శ్రీదేవే అనుకోవడం, వేయి చేసుకోవడం మరింత కష్టం కలిగించింది.

ఆ మర్నాడు "సరితగారూ! కాస్త బిందె ఎత్తుతారా?" శ్రీదేవి మాట విని బిందె ఆమె భుజానికి ఎత్తి పెడుతూ ఆమెకేసి చూసింది.

"ఏం శ్రీదేవి? ఒంట్లో బాగా లేదా?" అంటూ నెయ్యివేసి చూసింది. బాగ వేడిగా తగిలింది. "జ్వరం వుంది. మందు వేసుకోండి" అంది బాధగా.

కాని శ్రీదేవి అదే పనిగా దగ్గటం కూడా రెండో రోజు గమనించింది మనిషి ఆ రోజుకారోజు తుప్పింంచి పోతుంటే ఆఫీసుకు వెళ్ళలేక శలవు పెట్టింది.

ఇంక ఇంట్లో సాధింపు "నీ మొహం తగలెయ్య. మనిషన్నాక కాస్త రోగం రాకుండా వుంటుందా? దానికోసం ఆఫీసు మనుతావా?" అంటూ తిట్టిపోస్తుంటే సరిత మనస్సు భగ్గుమన్నా ఏం చేయగలదు?

"నేను వెళ్ళలేను అత్తయ్యా" అంది దీనంగా శ్రీదేవి.

"అయితే మాడిచావు" అంటూ అప్పటించి అన్నంగాని, కాఫీగాని ఇవ్వడం మానేసింది అండాళ్ళమ్మ.

శ్రీదేవికి టి. బి. అది ప్రత్యక్షంగా అందరికీ తెలుస్తూనే వుంది. టి. బి. కి చాలా బలమైన ఆహారం వుండాలి బలం మాట అటుంచి తిండే లేకుండా పోయింది. మంచి మందులు పడాలి. డబ్బాయి పోతుంది కనుక మందిప్పిచ్చరు. అయినా ఆమె నీళ్ళ బిందెలు మోయాలి. యే పెడు బట్టలూ ఉతకాలి. ఉద్యోగం చచ్చినట్టు చెయ్యాలి. పొయ్యిసెగన వంటకూడా చెయ్యాలి. ఇవన్నీ అయ్యేసరికి ఆమె మరింత అలసిపోయి జ్వరం వస్తుంది. ఇంక లేవలేక పడుకుంటే ముగ్గురూ పెట్టుకుని తింటారు గాని లేపి కాస్తంత అన్నం పెట్టరు.

ఇవన్నీ చూసి భరించగలిగే శక్తిమంతురాలు కాదు సరిత ఆమెది చాలా సున్నితమైన మనస్సు పక్కింట్లో జరిగే ఈ దారుణాలన్నీ వద్దన్నా ఆమె చెవిన పడుతుంటే ప్రత్యక్షంగా చూస్తుంటే సాటి స్త్రీ కోసం ఆమె మనస్సు చెరువయి పోతోంది. ఏదో చెయ్యాలన్న కసి. ఏమీ చెయ్యలేని స్థితి ఏదన్నా అంటే శ్రీదేవినే తిట్టిపోస్తారని భయం.

అప్పాట బిందె మొయ్యలేక బిందె పడేసింది శ్రీదేవి.

"నీ మొహంమండ. నిక్షేపంలాంటి బిందె సొట్ట పోగొట్టావుగదే! తిండి దండగ తప్పదేనికి పనికొస్తావే" అంటూ నారాయణ కొట్టడం విని భరించలేక పోయింది సరిత.

చటుక్కున ఇవతలకి వచ్చేసరికి మూడో ఇంట్లో గలాటా.

ఈ ముసలాడి రోగాలొకటి మా ప్రాణానికి. విన్నాళ్ళు బతకాలని? బతికి ఏం సాధించాలని! మందులో మందులో అని చస్తావు?" అంటూ మల్లిక అత్తని నిలవేస్తోంది.

మాణిక్యమ్మ వూరుకోలేకపోయినట్టుంది. "కొడుకుకు వున్న ఆస్తి అంతా పెట్టి చదువులు చెప్పించి, ఉద్యోగాలు వేయించి ఆయన గదూ అప్పు కష్టాలూ పడింది. అలాంటి కన్న తండ్రికి రోగం వస్తే కాస్త మందిప్పించ లేరా?" అందట. అంతే ఇంకేముంది? ఈ ఇదురు ప్రశ్నకే తోక తొక్కిన తాచులా లేచింది మల్లిక.

అది చిలికి చిలికి గాలి వాన అయింది. ఆవిడ కన్నీళ్ళు పెట్టుకుంటూ సరితదగ్గరికి వచ్చి "చూడమ్మా! ఆయన నాలుగు రోజుల్నించీ జ్వరంతో అల్లాడి పోతున్నారు— కాస్త ఓ మందుబిళ్ళ తెచ్చి పెట్టలేరా! అసలాయనకి రోజూ నాలుగు మెతుకులు తిన్నాక ఓ వక్కపొడి పొట్లం వేసుకోవడం అలవాటు. అయిదు పైసలకి నానామాటలూ అన్నది చిన్నప్పట్నుంచీ వచ్చిన అలవాటు ఒక్కసారే పోతుందా!" అంటూ అంత పెద్దావిడ వెక్కి వెక్కి ఏడుస్తుంటే నిలువెల్లా కదిలిపోయింది సరిత.

"ఛీ! అటు చూస్తే ఆయింటి గోల.

అటు చూస్తే ఈ యింటిగోల. ఇవన్నీ చూడలేక నా ప్రాణం పోతోంది" అనుకుంది దిగులుగా.

"ఛీ! ఇక్కడ్నించి వెళ్ళిపోవాలి" అనుకుంది చివరికి.

"మనం ఈ యిల్లు ఖాళీ చేసేద్దాం" అంది భర్తతో.

"నోరు మూసుకో! ఈ పాటి సౌకర్యం గల ఇల్లు ఈ అద్దెలో మళ్ళీ మనకి దొరకదు! బాబు స్కూలికి, నా ఆఫీసుకి దగ్గర్లో" అంటూ ప్రభాకరం ఆమె నోరు నొక్కేస్తే పిచ్చిదానిలా చూసింది సరిత.

మరీ కళ్ళల్లో ప్రాణాలు పెట్టుకుని ఉన్న శ్రీదేవిని చూసి సహించలేక అత్త అండాళ్ళమ్మ ఎక్కడికో వెళ్ళడం చూసి "కాస్త మా యింట్లో అన్నం తిందువుగానిరా!" అని పిలిచింది సరిత.

పాపం ఏలాంటివారికైనా ఆకలిబాధ భరించలేనిది. అష్టకష్టాలు పడేది ఈ జానెడు పొట్టకోసమే ననుకుంటే ఆ ఆకలికి అలమటించే ప్రాణులు ఎన్నెన్నో.

అన్నంతిని ఎన్నాళ్ళయిందోగాని పిలవగానే వచ్చింది శ్రీదేవి.

రెండుముద్దలు తిన్నదో లేదో అంతే, ప్రళయంలా వచ్చేసింది అండాళ్ళమ్మ. శ్రీదేవికి మళ్ళీ ఇంకోముద్ద కిందకి దిగలేదు. కోడలింట్లో కనబడక పోవడం చూసి సరాసరి సరిత తలుపుకొట్టి మరీయింట్లోకి వచ్చింది అండాళ్ళమ్మ. శ్రీదేవి భయం భయంగా చేయి కడిగేసి లేచింది.

ఓ ఇంటి కథ

అండాళ్ళమ్మ అరుపులు వినబడకలేస్తే ఇంట్లో గన్నెడన్నం వుంది కదా. తినక పోయావూ!" అంటూ దీర్ఘం తీసినా రాత్రికి ఏదో ఉప్పెన రానేవస్తుందని రూఢి పరచుకుంది సరిత.

అనుకున్నట్లే రాత్రి ప్రభాకర్, సరిత లిద్దరూ భోజనం చేస్తున్న సమయంలో నారాయణ బంధనబాణాలు. ఏం పెట్టి కొట్టాడోగాని శ్రీదేవి బాధా పూరిత కంఠం విని అన్నం తినలేక వెంటనే చెయ్యి కడిగేసుకుంది, భర్త పక్కనే భోజనం చేస్తున్నాడన్నమాట మరచిపోయి. వెంటనే కంచం ముందు నించి లేచాడు ప్రభాకర్. అతని కళ్ళు కోపంతో ఎర్రబడ్డాయి.

'నీకు మరీ పొగరెక్కువయింది. కంచంలో నీళ్ళు పోసి లేస్తావా! అసలు నిన్నేమన్నానని? నీకు సాధించడం బాగా తెలుసు ఎప్పుడో ఏడాది కిందట ఏదన్నా మాట అంటే అది తీరిగా ఇప్పుడు గుర్తు చేసుకొని ఇలాంటి తిక్క పనులు చేస్తుంటావు" అంటూ మండిపడే అతన్ని చూసి తల దించుకుంది సరిత.

ప్రభాకరం చొక్కా వేసుకొని బయటికి విసురుగా వెళ్ళిపోయాడు. తనేగాదు భర్త కూడా అర్ధాకలితోనే లేచాడు అతనికా సమయంలో ఎలా చెప్పాలో తెలియలేదు. చెప్పడానికి తనవాణి మూగవోయింది అది అతనికి అర్థంకాదు. అతని కిలాంటివి వినబడవు అదీ అదృష్టమే మరి.

"ఛీ! ఈ కొంప ఖాళీచేసి పోవాలి. లేకపోతే ఈ బాధ భరించలేను. అనవసరంగా భర్తకీ తనకీ కలతలు ఏర్పడుతున్నాయి" అనుకుంటూ అన్నీ సర్ది మంచం మీద పడి కళ్ళనీళ్ళు పెట్టుకుంది సరిత.

ఎక్కడ తిరిగాడో ఏమో పదకొండు న్నరకి తలుపు తట్టాడు ప్రభాకర్. భర్త కోపమే కనిపెట్టుకుని వుంది సరిత. రావడం తడవు తలుపు తీసింది. అతను చొక్కా మార్చి వచ్చి ముభావంగానే మంచంమీద ఒరిగాడు.

మెల్లగా అతని పక్కనే చేరువార్చి అతన్ని ప్రసన్నుడిని చేసుకోవడానికి ప్రయత్నించింది. మెల్లగా జరిగిందంతా చెప్పింది. అన్నీ విన్న ప్రభాకర్ చటుక్కున లేచి కూర్చున్నాడు.

"నిన్ను అనవసర విషయాల్లో కల్పించుకోవద్దన్నాను. ఇల్లు అన్నాక లక్షతొంభై జరుగుతాయి. అవన్నీ నీలాగ అంతా వింటూ మనసులో పెట్టుకుంటారా ఏడుస్తూ కూర్చుని మాడి చస్తారా! సిగ్గు లేకపోతే సరి! పైగా బి. ఏ. డిగ్రీ తీసుకున్నావు. కథలు, కావ్యాలు వెలిగిస్తావు. ఎందుకు? ఆ మాత్రం గుండె ధైర్యం లేకపోయాక?" అంటూ గయ్యి మన్నాడు. అతనికి కడుపులో ఆకలి మండిపోతోందిమరి. అనుంట, ఈనంటా వెళ్ళి సరితని పట్టుకున్నాయి. కూతుర్ని చూసి పోదాం అనుకుంటూ వచ్చాడు సరిత తండ్రి రామానుజం. తెల్లారి ఏడింటికి ఇంట్లో అడుగుపెట్టిన మామగార్ని సాదరంగానే ఆహ్వానించాడు ప్రభాకర్.

సరిత గబగబా కాఫీ కలిపితెచ్చి ఇచ్చింది. ఎదురింటి నీళ్ళు మోస్తున్న శ్రీదేవి గమనిస్తూనే వుంది. ఆమె కళ్ళ ముందు ఆమె కన్నవారు తిరుగుతున్నట్టున్నారు. బాధగా కళ్ళు ఒత్తుకుంటోంది తనవారెవరూ రారు. వచ్చి చూడరు. వస్తే ఏదో అంటూ వుంటారు వీళ్ళని. కూతురు చావుకు సిద్ధమైనా వాళ్ళు రాలేదు.

"మీ అమ్మాయికా మధ్య బొత్తిగా చెప్పినమాట వినడం లేదు" అంటూ ఫిర్యాదు చేశాడు ప్రభాకర్.

పెళ్ళయిన ఆరేళ్ళకి అల్లుడి నోటివెంట



విష్ణుదేవుని నాల్గు వ్యూహములు

లోకంలో అధర్మం పెరిగి, ధర్మం క్షీణించినప్పుడు, ధర్మాన్ని పునరుద్ధరించడానికీ, దుష్టుల్ని శిక్షించి శిష్టుల్ని రక్షించడానికి భగవంతుడు అవతారాలు ఎత్తుతూ ఉంటాడు. అలా అవతరించినప్పుడు, ఆయన ఆ అవతారమూర్తిగానే ఉంటాడా ? ఇతర్రతాకూడా ఉంటాడా ? అనే సందేహం చాలామందికి కలగవచ్చు. ఆ సందేహం తీరడానికి ఈ వ్యాసం బాగా ఉపయోగిస్తుంది.

విష్ణుదేవుని మూర్తులు నాలుగు. అవి- సంకర్షణ, వాసుదేవ. ప్రద్యుమ్న, అనిరుద్ధ నామములు కలవి. వ్యూహాలని కూడా వీనికి నామాంతరం. వీనిలో ప్రధాన మూర్తి అనిర్దేశ్యమైనది. అది గుణాలకు అతీతమై ఉంటుంది. దేవతలు కూడా దాని తత్వాన్ని గ్రహించలేరు. అది సదా శుద్ధరూపమై స్థిరమై ఉంటుంది. దీనినే వాసుదేవమూర్తి అని విజ్ఞులు అంటారు.

రెండవది సంకర్షణవ్యూహం. ఇది శేష మూర్తి అని కూడా అంటారు. తమోగుణం ఇందుకానవస్తుంది. నాగరూపంతో ఉండి భూమిని భరించేది యిదే! వాసుదేవ మూర్తికి రూప, వర్ణాదులుండవుగాని దీనికి ఉంటాయి. మొదటి వ్యూహం నిర్గుణమై ఉంటే మిగిలిన మూడు మూర్తులూ క్రమంగా తమోగుణం, సత్వగుణం, రజోగుణం కలిగి ఉంటాయి. రెండవ రూపం తిర్యగ్రూపమైనదే !

మూడవమూర్తి సత్వగుణ ప్రధానమైనది. అధర్మం పెచ్చుపెరిగి ధర్మం నశించే స్థితి యేర్పడినప్పుడు, ధర్మ సంస్థాపన చేసే వ్యూహం యిదే! ప్రద్యుమ్న వ్యూహం అదే! ఈ మూర్తికే ప్రజా పరిపాలనయందు ఆసక్తి అధికం. ధర్మాన్ని నశింపజేసే క్రూర రాక్షసులను, వివిధావతారాలెత్తి సంహరించేది యీ వ్యూహమే! దశావతారాలను ఎత్తేది యీ ప్రద్యుమ్నమూర్తియే! తిర్యగ్రూపంలోనూ, మనుష్యరూపంలోనూ, దేవతా రూపంలోనూకూడా ఇది ఉంటుంది.

నాల్గవ వ్యూహం రజోగుణ ప్రధానమైనది. అనిరుద్ధ మూర్తి యిదే! పాల సముద్రంపైని పన్నగ తల్పంపైని పరుండి యోగనిద్రలోనుండేదీ, కష్టాలలో ఉన్న దేవతలకు సలహాలనిచ్చేదీ యీ మూర్తియే!

ఈ విధంగా విష్ణుదేవుని మూర్తులు నాలుగు. మొదటిది నిర్గుణమైనది. తర్వాతివి సగుణాలు! సత్వగుణం గల వ్యూహమే అవతారాలెత్తే బాధ్యతను వహించి ఉంటుంది

—బులుసు వేంకటరమణయ్య.

ఓ ఇంటికథ

వచ్చిన ఈ మాటకి తెల్లబోయాడు రామానుజం.

"తన ఇల్లు తన వ్యాపకాలు తన గొడవలో తనుండదు. వాళ్ళింట్లో అలా బాధపడుతున్నారు. వీళ్ళింటో ఇలా కొట్టుకున్నారు. అంటూ తనుతిండి మానేస్తుంది. నన్ను మాడ్చి చంపుతోంది."

రామానుజానికి కూడా కూతురి తెలివి తక్కువకి వళ్ళు మండింది.

"ఎవరింట్లోనో ఏదో అయితే నీకేమిటే! ఆమాత్రం జ్ఞానం లేదూ" అంటూ మందలించాడు కూతుర్ని. ఆ తర్వాత అల్లుడిని చూసి "పోనీలెండి. ఏదో చిన్నతనం" అని సర్దబోయాడు తండ్రి.

"తనకి తెలియకపోతే పెద్దవాడిని నేను చెబుతున్నానుగా" అంటూ అందుకున్నాడు ప్రభాకర్.

చివరికి చాలా నీతులు బోధించి శెలవు తీసుకున్నాడు రామానుజం. ఎవర్నీ ఏమీ అనలేక నిస్సహాయంగా చూసింది సరిత.

ఎవరిళ్ళల్లో ఏంజరుగుతున్నా పట్టించుకోకూడదు. నిజమే. కాని ఇలాంటి గుండెల్ని పిండే బాధని ఎలా భరించడం? తన వయసు స్త్రీ అలా అలమటిస్తుంటే; ఏ తప్పూ లేకపోయినా దండనకి గురి అవుతుంటే చూస్తూ వూరుకోవడం తన మనస్సుకు సాధ్యం కావడంలేదు.

అలా అని తనేమన్నా ఆమెకి ఉపకారం చేయగలుగుతుందా; అదీలేదు. వూరికే బాధపడి కన్నీరు కార్చినంత మాత్రాన శ్రీదేవి కష్టాలు తొలిగిపోతాయా ? అనుకుంటూ బాధగా ఆక్రోశించింది సరిత

ఆ మర్నాడు శ్రీదేవి కనిపించలేదు. నారాయణ చెల్లెళ్ళతో కబుర్లాడుతూ నీళ్ళు పట్టుచ్చునుకుంటూ బిందె తీసుకు తయారైతే ముఖం తిప్పేసి లోపలికి వచ్చింది సరిత.

ఆ రాత్రికి మళ్ళీ యధావిధి. "ఇంక నీకు మాకు ఏ సంబంధంలేదు. ఈ యింట్లోంచిపో" శ్రీదేవి మామగారి కంఠం.

"దిక్కుమాలిన రోగం ఇదీనీ, ముందు మా ప్రాణం పోతోంది." అంటూ నారాయణ వంతపాట.

అదేసమయంలో అవతలి వాటాలోంచి పెద్ద పెద అరుపులు, గొడవ, గందరగోళం.

ఆ యింటి ముసలాయన పరిస్థితి అధ్వాన్నంగానే తయారైంది. శ్రీదేవిని చూడాలని సరిత మనసు తెగ ఆరాటపడుతోంది. చూడటానికి ఆమె బయటికి రాలేదు.

"ఏమయింది? ఎలావుంది ?" ఒక్కసారి చూడాలనిపించి వాళ్ళంతా పరామర్శకి మూడోనాటా వాళ్ళింటికివెళ్ళగా చూసి ఒక్కసారి అండాళమ్మ వాటాలోకి తొంగిచూసింది సరిత. మృత్యువుతో పోరాడుతూ, ఆయాసపడుతూన్న ఆ పాతికేళ్ళ యువతిని చూసి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరగగా యింట్లోకి వచ్చేసింది సరిత. ఆమె మనస్సును శ్రీదేవి రూపం తూట్లు పొడుస్తోంది.

తెల్లవారింది. అసలెవరితోటీ మాట్లాడ

(37 వ పేజీ చూడండి)

ఎందరి హత్య ?

ఉగాండాలో హత్య చెయ్యబడిన వారి సంఖ్య 3 లక్షలదాకా (ఇంకా ఎక్కువ కూడా) ఉండవచ్చునని ఎమ్‌నెస్టీ ఇంటర్నేషనల్ సంస్థవారు అంచనా వేస్తున్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరిలో లాంగీ, ఆకోలీ తెగల వారిని పెద్ద పెట్టున చంపటం జరిగిందిట.

ఉగాండా జనాభా ఒకకోటి వలభయి లక్షలు ఉంటుంది. అంటే హతుల శాతం 20 శాతం ఉంటుందన్నమాట.

జనరల్ ఇడీ అమీన్ అధికారులలో తెల్లవారు కొందరు కూడా ఉన్నారని ఉగాండా మానవ హక్కుల సంఘం (బిటన్) కార్యదర్శి శ్రీ క్రిస్టసర్ ట్వేసినా వెల్లడిస్తున్నారు.

మాజీ ఉగాండా అధ్యక్షుడు డా మిల్టన్ ఒబోటె ఫిబ్రవరిలో ఒక రేడియో ప్రసారం చేశారు. అందులో ఆయన హత్యలని వర్ణించారు.

ఎమ్‌నెస్టీ ఇంటర్నేషనల్‌వారి నివేదికలో ఉన్న కొన్ని హత్య, చిత్రహింస పద్ధతులు—కళ్ళు పెకలించి మొహంమీద వేలాడేట్టు చెయ్యటం; సుత్తులతో కాళ్ళు, చేతులు, కీళ్ళు, తలలు వగలకొట్టటం; దేహంలోని సున్నితమయిన భాగాలకి కరెంటు తీగలు తగిలించటం వగయిరా.

[గార్డియన్ వార్త]

ఓ ఇంటికథ

(18వ పేజీ తరువాయి)

లేదు సరిత. తనపని తను చేసుకుంటోంది. భర్తతో చెబితే "నీకెందుకు ?"అని తిడతాడని తన మనస్సు హెచ్చరించింది. కాని శ్రీదేవిని తీసుకెళ్ళి ఏ శానిటోరియంలోనైనా చేర్పాలన్న ఆరాటం మనసులో నిలవనీయడం లేదు.

సాయంత్రం నాలుగు దాటింది. శ్రీదేవి పాలిట యముడైన నారాయణ బయట చాప వేస్తుంటే కీడునే శంకించింది సరిత మనసు. ఆమె అనుకున్న దానికి తిరుగు లేదన్నట్టు శ్రీదేవిని అక్కడికి చేరుస్తుంటే పై ప్రాణాలు పైనే ఎగిరిపోయాయి. ఆఖరి శ్వాస విడవడానికి సిద్ధంగా వున్న శ్రీదేవిని చూసి బొట బొటా కన్నీళ్ళు కార్చింది సరిత.

బి.కాం. చదివి, ఉద్యోగం చేస్తూ తన ఆర్జన, తన సీము, నెత్తురు అన్నీ ఆ యింటికి ధారపోసి చివరకి ఇంత ప్రగతిని సాధించిన ఈరోజుల్లో సరైన మందులు, వైద్య సహాయం లేక పండంటి పాలికేళ్ళకే తనువు చాలించనున్న ఆమెని చూస్తుంటే అదే వయసు గల సరిత హృదయం భగ్నమై పోతోంది. కసి, క్రోధం, నిస్సహాయత్వం, ఏదో ఏదో చెయ్యాలన్న ఆవేశం, ఉద్రేకం, ఏమీ చెయ్యలేని దుర్బలత్వం అన్నీ సరితని నిలువెల్లా కబళిస్తుంటే ఆగ్రహాన్ని ఎక్కడా అణచుకోలేక పోతోంది.

"అమ్మాయ్ సరితా. మన శ్రీదేవి మనల్ని అన్యాయం చేసి పోయిందే" అంటూ అండాళ్ళమ్మ బుడిబుడి దీర్ఘాలు తీయబోతుంటే ఉద్రేకం పట్టలేక "ఆమె చావలేదు. మీరే చంపేశారు" అంటూ ఏదో ఏదో అనేయబోయిన సరితని అననీయకుండా ఆపింది ప్రభాకర్ చేతిదెబ్బ!

"నువ్వు నోరు మూసుకుని లోపలికి పోతావా లేదా ?" నిప్పులు కురిపిస్తూ అడిగాడు ప్రభాకర్.

"అదేమిటి బావగారూ! ఎందుకు ఆవిడ మీద చెయ్యి చేసుకుంటారు ?" అని అడిగాడు నారాయణ.

"నా యిష్టం. నా పెళ్ళాన్ని నేను కొట్టుకుంటాను. చంపుకుంటాను. అడగడానికి నువ్వెవడివి?" తిరస్కారంగా అడిగాడు ప్రభాకర్.

ఇంక ఆ మాటకి అప్పీలు లేదు గనుక నోరు మూసుకున్నాడు నారాయణ. సరిత కళ్ళనుండి ధారగా కారుతున్నాయి కన్నీరు. కారాలి. ఆ కన్నీరు ఇంకా ఇంకా కారాలి. ఆ కన్నీళ్ళల్లో ఎన్నో అభాగ్య జీవితాలు, ఎందరో అభాగ్యురాళ్ల దీన చరిత్రలు కరిగి మహానదిలా ప్రవహించాలి, ఆ మహానది కట్టలు తెంచుకుని వరద గోదావరిలా విజృంభిస్తూ కనబడిన పల్లెని పట్టణాన్ని ముంచివేయాలి. అప్పుడుగాని అబలల కన్నీటికి ఎంత విలువ వుంటుందో తెలిసిరాదు.

పిచ్చిదానిలా వెక్కి వెక్కి ఏడుస్తున్న సరితని లోపలికి తీసుకువచ్చి తలుపు గడియ వేశాడు ప్రభాకర్.

"సరితా! ఎందు కేడుస్తావు? ఏడ్చి ఏం సాధిస్తావు. ఇది నీ పక్కఇంట్లో జరిగింది కనుక నువ్వు ఇంత బాధ పడుతున్నావు. నీకు తెలియనివి, నీలాంటి సున్నిత మనస్కురాళ్ళు భరించలేనివి లోకంలో ఎన్నో ఎన్నో దారుణాలు జరుగుతున్నాయి. అవన్నీ విని తట్టుకో గలగడానికి నీపాలికేళ్ళ జీవితం సరిపోదు. తలుపులు బిడాయించి ఫేన్ ఆన్ చేసి హాయిగా కాగితం కలం పట్టుకుని నవలలు, కథలు రాసే నీకు ఈ లోకానుభవం సరిపోదు. ఏడ్చి నువ్వేం ఉద్ధరించగలిగావు? ఆ అత్తమీద పోట్లాడుతావు, ఆ నారాయణ మీద అరుస్తావు. నీ ఆవేశంతో లేనితగాదాలు కొని తెచ్చుకోవడమే గాని పోయిన శ్రీదేవి తిరిగివస్తుందా ? ఇలాంటి అభాగ్యురాళ్ళు ఎందరో వుంటారు ? వాళ్ళనందర్నీ నువ్వు తెచ్చిపెట్టి పోషించగలవా ? నీ తాహతెంత ? మన ఆర్జనలెంత ? మనసు దిటవుపరచుకో. కర్మ గలిని ఎవరూ తప్పించలేరుగదా. ఆమె లలాట లిఖితం అలా వుంది. దానికి నువ్వేం చేయగలవు ?" అంటూ చాలాసేపు ఓదార్చాడు సరితని.

"అవును. ఆమె కర్మం అలాంటిది. నాకర్మం ఇలాంటిది. ఏదీ చూసి తట్టుకోలేని మనస్సును పెట్టి తన కర్మం ఇలా కాల్చాడా భగవంతుడు. ఏంచేస్తాం. భారత దేశం కర్మభూమి అనుభవించక తప్పదు" అనుకుంది మండే గుండెతో సరిత. కసి, క్రోధం ఆమెలో వెల్లువలా వస్తున్నాయి. గోడమీద వెంకటేశ్వరస్వామి ఫోటో, పక్కనే వున్న గాంధీజీ ఫోటో గాలికి రెపరెప లాడాయి. మహిళామండలి ఎగ్జిబిషన్‌లో ఎట్రాక్షన్ కోసం పెట్టిన రికార్డులోంచి "మానవజాతి మనుగడకే ప్రాణం పోసింది మగువ. త్యాగంలో అనురాగంలో తరగని పెన్నిధి మగువ" అంటూ వస్తూ సౌండ్‌లో వినిపిస్తుంటే ఇంక భరించలేక రెండు చెవులూ మూసుకుని మంచం మీద వాలిపోయింది.